# అరుంధతి పెళ్లి

డా॥ పాలూరి లక్ష్మీనారాయణ

సూర్యనారాయణ జిల్లాబోర్డు బడి పంతులు ఉద్యోగము చేసుకొనుచున్నాడు. అతనికి జీతము నెలకు రు 85 లు యిచ్చుచున్నారు. అతనికి ఒక గ్రామములో ఉద్యోగము వేసినారు. ఆయన కుటుంబమన్ననో, భార్య కనకమ్మ, నలుగురు పిల్లలూ ఉన్నారు. పెద్దపిల్ల పేరు అరుంధతి. మిగతా ముగ్గురూ మగపిల్లలు. ఆయనకు యీ కొద్ది జీతముతో కుటుంబమును పోషించుకొనుట కష్టముగా ఉంటున్నది. పిల్లలకు ప్రైవేట్లు చెప్పేవాడు. పాఠములు చెప్పించుకొనుటకు చాలమంది పిల్లలు వచ్చేవారుకాని అయ్యవారికి రుసుము చెల్లించేవారు బహు స్వల్పమే. చివరకు నెలకు రు 5 లు కంటే ఎక్కువ ప్రైవేట్లవల్ల వచ్చేదికాదు.

అరుంధతి చామనచాయలో అందముగా వుంటుంది. ఆమె ఆరవతరగతిలో చదువుకొనుచుండగా వ్యక్తురాలైనది. వెంటనే తల్లితండ్రులు ఆమెను బడికి పంపుట మానినారు. బడిమానిన పిమ్మట ఒక ఏడాది గడిచింది. కనకమ్మ పెనిమిటిని 'ఏమండీ! అమ్మాయి పెండ్లివిషయమై ఏమి ఆలోచించార'ని తొందర చెయ్యడం ప్రారంభించింది. సూర్యనారాయణ పిల్లకు సంబంధములు చూడడం ప్రారంభించాడు. ఏసంబంధముచూచినా తనకు కొంచెము నచ్చినదైతే కట్నము అడగడము ప్రారంభించారు. తాను కుమార్తె పెండ్లికై ఎట్లో కష్టపడి నిలువచేయకలిగిన రు 500 లు కట్నముక్రింద యిస్తాడా? లేక పెండ్లి ఖర్చులక్రింద వుపయోగిస్తాడా? ఏమి చేయుటకు పాలుపోక అట్లే రోజులు జరుపుచున్నాడు. రోజులు గడచినకొద్దీ అమ్మగారు తొందర చెయ్యడం అధికమయింది. ఇట్లే రెండేళ్లు గడచినవి.

చివరకు సూర్యనారాయణకు నచ్చిన సంబంధము ఒకటి కనిపించింది. అంటే అదేమీ గొప్ప సంబంధముకాదు. ఇరగవరం గ్రామంలో సీతారామయ్యగారని ఒకరున్నారు. వారికి ఒక చిన్న పెంకుటిల్లువున్నది. అయిదు ఎకరములు సొంత పొలమువున్నది. దానిని ఆయన స్వంత వ్యవసాయముచేసుకొనుచున్నాడు. ఆయనకు సంతానము ఒక్క కుమారుడు మాత్రమే. అతనిపేరు పురుషోత్తమరావు. పురుషోత్తమరావు పుష్టిగా ఆరోగ్యముగా వుంటాడు. అతను స్కూలుఫైనలు పరీ

త్తుకు వెళ్ళినాడు. కాని యింగ్లీషులో ఘూాడు మార్కులు తక్కువ వచ్చుటచే ఫేలయినాడు. ఉద్యోగము ఏదైనా దొరకుతుందేమోనని చాలా ప్రయత్నములు చేసినాడు. కాని అతనికి నచ్చిన పని ఏదీ దొరకలేదు. కావున యింటివద్ద తండ్రికి వ్యవసాయములో సహాయము చేయుచూ ఉండిపోయినాడు. అతను చదువుమాని నాలుగేండ్లయింది.

సూర్యనారాయణ కుమార్తెకు యీ సంబంధము చేయవలెనని సంప్రదింపులు ప్రారంభించాడు. మగపెండ్లివారి పెండ్లి ఖర్చులక్రింద అయితేనేమి, వియ్యపురాలు లాంచనముక్రింద అయితేనేమి రు 1116 లు కట్నము యిస్తేనేగాని చేసుకోమన్నారు. సూర్యనారాయణ వద్దవున్న పైకము రు 500 లేగా— ఎట్లాగా అని ఆలోచించడం ప్రారంభించాడు. అతని భార్యకు అత్తవారు పెండ్లినాడుపెట్టినవి రు 1000 లు విలువగల నగలు వున్నాయి. భార్య కనకమ్మను ఆ నగలు అల్లుడి కట్నముకొరకు యిమ్మని అడిగినాడు. కనకమ్మ 'అదేమిటండీ, నగలు పెళ్ళిఖర్చుక్రిందయిచ్చి నన్ను బ్రతికివున్నన్నాళ్లు మెళ్లో పసుపుకొమ్ము కట్టుకొని వుండమంటారా? మళ్లీ మీారేమైనా ముక్కుపుడకైనా చేయించకలుగుతారా? అయినా ఇంట్లో చాకిరీచెయ్యడం ఆడదానిడ్యూటీగాని యింటి ఖర్చులు భరించడం ఆమె డ్యూటీకాద'నిదబాయించింది. నగలు యిచ్చుటకు ససేమిరా ఒప్పుకోలేదు.

పాపము సూర్యనారాయణ ఏం చేస్తాడు! ఒక షావుకారును వెయ్యిరూపాయలు అప్పు యిమ్మని అడిగినాడు. ఆ షావుకారు సూర్యనారాయణ మర్యాదస్థుడనిన్నీ, ఎట్లాగైనా ఋణము తీరుస్తాడనినమ్మి రు 1000 లు అప్పు యిచ్చాడు. పిల్లను పెండ్లికొడుకుకు చూపడం మొదలైన తంతులు అన్నీ జరిగిన తర్వాత పెండ్లి స్థిరపడింది. ముహూర్తం ఏర్పాటైంది. వైశాఖమాసములో పెండ్లి జరిగింది. పెండ్లి పూర్తయ్యేసరికి రాత్రి ఒంటిగంట అయింది. కనకమ్మ ఆ రోజు పనులతో అలసిపోయింది. రాత్రి చాలా ఉక్కగావుంది. కనకమ్మ తన నగలుతీసి పెట్టెలో పెట్టుకొని పెట్టెకు తాళమువేసి తాళముచెవిని మెడలో కట్టుకొని నిద్రపోయింది. తెల్లవారేముందు ఒకరొకరే నిద్రనుంచిలేవడం ప్రారంభించారు. ఇంటి తలుపులు భార్లాగా తీసివున్నాయి. ఇదేమిటని కంగారుపడి మాట్లాడుకుంటూంటే కనకమ్మకు మెళుకువ వచ్చింది. తలుపులు తీసివుండుటచే దొంగలుపడ్డారేమోనని అందరూ భయపడ్డారు. ఎవరి సరుకులకొరకు వారు చూచుకోవడం ప్రారంభించారు. కనకమ్మ పరుగెత్తుకొని తన పెట్టెదగ్గరకు వెళ్లింది. చూడగా పెట్టె



ఇండియా హోమ్ శాఖామంత్రి
శ్రీ గోవిందవల్లభ్ పంత్

తాళముతీసివేయబడి పెట్టెముందర పడియున్నది. కనకమ్మ గుండె ఘుల్లుమన్నది. తొందర తొందరగా పెట్టెతెరచి చూచుకొంది. నగలులేవు. ఇంకేముంది. అమ్మో! నాయనో అని ఏడ్చింది. మళ్లీ పెండ్లిలో ఏడ్వడము వాగాయిత్యముగా వుంటుందేమోనని ఏడ్పు దిగమ్రింగింది. నగలు మాత్రము దొరకలేదు. ఎవరుతీసినది ఆరాఏమీ చిక్కలేదు.

పెండ్లిఅయి రెండేళ్ళయింది. సూర్యనారాయణ షాహుకారుకు ఋణముక్రింద ఏమీ జమ యీయలేకపోయినాడు. ఊరకుంటే లాభములేదని షాహుకారు సూర్యనారాయణమీద కోర్టులో దావావేశాడు. కోర్టువారు ఋణముయొక్క అసలున్ను వడ్డీయున్నూ దావాఖర్చులున్ను తీరేవరకు సూర్యనారాయణకు ఆస్తిఏమీ లేకపోవుటచే అతనికి జిల్లాబోర్డునుంచి వచ్చేజీతములో నెల 1-కి రు 25 లు చొప్పున షాహుకారు తనకు రావలసిన మొత్తము పూర్తిఅయ్యేవరకూ వసూలు చేసుకోవలసినదని తీర్పుయిచ్చినారు. అట్లే జరగడం ప్రారంభమయింది. ఇట్లు నాల్గేండ్లకుపైగా జరిగితేనేగాని ఋణవిముక్తికి దారిలేదు ఇదివరలోనే తన స్వల్పరాబడితో కుటుంబమును పోషించుకొనుటకు కష్టపడుచున్న సూర్యనారాయణకు యిప్పుడు కుటుంబపోషణ మరీకష్టమయింది. ఇంట్లో వారికిగూడా దరిద్రబాధ ఎక్కువయింది. కనకమ్మ 'నావస్తువులను అల్లుడికట్నము క్రిందయిచ్చివుంటే ఎంత బాగుండేది, భగవంతుడా'! అని విచారింపసాగింది. కాని ఏంలాభం !

డాక్టరు కే. యన్. కేసరిగారి రచన
'నా చిన్ననాటి ముచ్చట్లు'
వెల రు. 3–0–0
అన్ని హిగిన్ బాదమ్స్ స్టాల్సులోను దొరుకుతవి.